రైతులు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య


ఆదిలాబాద్ (ఆంధ్రజ్యోతి), మే 23: రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య కోరారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. విత్తనాల కొనుగోలులో ఏమైనా సమస్యలు ఎదురైనా, తమ ప్రాంతాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినా, విత్తనాల ఎంపికలో సలహాలు, సూచనలు అందించడానికి కలెక్టర్ ఆదేశాలనుసారం జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో హెల్ప్‌లైన్ నెంబర్‌లు 8074812429, 9392779149లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

» గడువు సమయంలో వాయిదాలను చెల్లించని సర్పంచులు
» ఎన్‌పీఏలో పడిన 38 గ్రామ పంచాయతీల అకౌంట్లు » గ్రామ కార్యదర్శులపై బ్యాంకర్ల ఒత్తిడి
» నిధుల్లేక చేతులెత్తేస్తున్న ప్రత్యేక అధికారులు

ట్రాక్టర్ల వాయిదాల పంచాయితీ!



• గ్రామ పంచాయతీలకు అందించిన ట్రాక్టర్లు



ఆదిలాబాద్, మే 23 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల అవసరాలకు అనుగుణంగా ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్లను అందించారు. కానీ కొందరు సర్పంచులు నిర్ణీత గడువులోగా బ్యాంకులకు వాయిదాలను చెల్లించకపోవడంతో కొత్త పంచాయతీకి దారి తీస్తోంది. పల్లె ప్రగతిని పరుగులు పెట్టించేందుకు గత ప్రభుత్వం పల్లె ప్రగతి కింద పలు రకాల కార్యక్రమాలు, అభివృద్ధి పనులను చేపట్టింది. దీంతో పల్లెల్లో పచ్చదనంతోపాటు పారిశుధ్యం పలురకాల సమస్యలకు పరిష్కారం చూపింది. ఇదంతా బాగానే ఉన్న కొంతమంది పంచాయతీ బాసులు నిధులను పక్కదారి పట్టించడంతో ప్రభుత్వ లక్ష్యం కలగానే మారింది. ఫిబ్రవరి 2వ తారీఖుతో సర్పంచుల పదవీ కాలం ముగిసిన ట్రాక్టర్ల బ్యాంకు రుణాలను మాత్రం పూర్తిచేయలేదు. జిల్లాలో 468 పంచాయతీలకు గానూ 45 గ్రామ పంచాయతీలు సొంత నిధులతో నగదుపై ట్రాక్టర్లను కొనుగోలు చేశాయి. మిగిలిన 423 గ్రామ పంచాయతీలలో వాయిదాల పద్ధతిలో వివిధ బ్యాంకు రుణాలను పూర్తి చేసి నోడ్యూ సర్టిఫికెట్‌ను పొందాయి. మిగాతి 376 గ్రామ పంచాయతీలు ఇంకా వాయిదాలను చెల్లించాల్సి ఉంది. ఇందులో సుమారుడా 38 పంచాయతీల అకౌంట్లు ఎన్‌పీఏ నాన్‌పేమెంట్ అకౌంట్‌లో పడినట్లు తెలుస్తోంది. దీంతో బ్యాంకర్లు పంచాయతీల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగియడంతో తమకేమీ తెలియదంటూ తప్పించుకుంటున్నారు. అలాగే పంచాయతీల్లో నిధులు లేవంటూ ప్రత్యేక అధికారులు కూడా చేతులేత్తేస్తున్నారు.

నిధుల మళ్లింపు

పంచాయతీ ట్రాక్టర్ల వాయిదాలను చెల్లించేందుకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్న కొంతమంది సర్పంచులు ఇతర అవసరాలకు మళ్లించి ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ట్రాక్టర్ వాయిదాలు పెండింగ్‌లో పడి బ్యాంకు బకాయిలు పెరిగిపోయినట్లు అధికారులు పేర్కొంటున్నారు. సర్పంచుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామ పంచాయతీలపై బ్యాంకర్లకు చెడు అభిప్రాయం ఏర్పడిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కమీషన్ రూపంలో కొంత లాభమయ్యే పనులపైననూ కొంత మంది సర్పంచులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. మురికినీటి కాలువల పూడికతీత, వీధి దీపాల ఏర్పాటు, చేతిపంపుల మరమ్మతులు లాంటి పనులకు నిధులను వెచ్చించి ట్రాక్టర్ వాయిదాలను నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. కొన్నిచోట్ల పనులు చేపట్టకుండానే నిధులను జేబులో వేసుకున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. అలాగే పదవీకాలం ముగిసిపోతుందన్న ఉద్దేశ్యంతో కొంతమంది సర్పంచులు గత నాలుగైదు మాసాల క్రితం నుంచి కావాలనే నిర్లక్ష్యం చేశారన్న ఆరోపణలున్నాయి. దాదాపుగా అన్ని గ్రామ పంచాయతీలలో 20వేల లోపు బ్యాంకు వాయిదాలను చెల్లించాల్సి ఉన్నా సర్పంచులు ఆసక్తి చూపకపోవడంపై పలు రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కొన్ని జీపీల్లో ట్రాక్టర్ వాయిదాల కంటే డీజిల్, ఇతర మరమ్మతుల ఖర్చులే అధికంగా కనిపిస్తున్నాయి.

భవిష్యత్తు అవసరాలకు ఇబ్బందులు

కొంత మంది సర్పంచుల తీరుతో గ్రామ పంచాయతీల భవిష్యత్తు ఆర్థిక అవసరాలకు కొంత ఇబ్బందికరంగా మారింది. త్వరలోనే పంచాయతీలకు ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో కొత్త పాలకవర్గం ఏర్పడిన తర్వాత బ్యాంకురుణాల ద్వారా ఇతర అవసరాలు అభివృద్ధి పనులను చేపట్టాల్సి ఉంటుంది. జిల్లాలో సుమారుగా 38 గ్రామ పంచాయతీలు ఎన్‌పీఏలో పడగా మరికొన్ని పంచాయతీలకు బ్యాంకు అధికారులు తాజాగా నోటీసులు జారిచేసి హెచ్చరికలు చేస్తున్నారు. ప్రతి నెలా ప్రభుత్వం సరిపడా నిధులను మంజూరు చేసిన కొంతమంది సర్పంచుల నిర్లక్ష్యం కారణంగా పంచాయతీలకు ఇబ్బందికరంగా మారిందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

నిధులు లేవంటున్న అధికారులు

ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ట్రాక్టర్ వాయిదాలను చెల్లించలేమని ప్రత్యేక అధికారులు పేర్కొంటున్నారు. గత నాలుగైదు మాసాలుగా నిధులు పూర్తిగా నిలిచిపోవడంతోనే అత్యవసర పనులకు సర్దుబాటు చేస్తున్నామని చెప్తున్నారు. ట్రాక్టర్ నిర్వహణ ఖర్చులతోపాటు సిబ్బంది వేతనాలు విద్యుత్ దీపాలు, బ్లీచింగ్ లాంటి పనలకు కచ్చితంగా నిధులను ఖర్చు చేయాల్సి వస్తోందని చెబుతున్నారు. వరుసగా ఎన్నికలు రావడంతో నిధుల మంజూరులో కొంతజాప్యం జరుగుతుందని అధికారులు పేర్కొంటున్నారు. అయితే గడవు సమయంలోనే వాయిదాలను చెల్లించాలని బ్యాంకు అధికారులు గ్రామ కార్యదర్శులతో పాటు ప్రత్యేక అధికారులపె ఒత్తిళ్లు చేస్తున్నారు. నిత్యం గ్రామ పంచాయతీల చుట్టూ తిరుగుతూ వాయిదాల సొమ్మును రాబట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ట్రాక్టర్ వాయిదాలపై ఉన్నత అధికారులతో చర్చించిన ప్రయోజనం లేదంటున్నారు. గతంలోనే సంబంధిత గ్రామ పంచాయతీలకు సంబంధించిన బకాయిలను తీర్చేందుకు అధికారులు చెక్కులను విడుదల చేసిన అకౌంట్లలో సరిపడా బ్యాలెన్స్ లేకపోవడంతో వాయిదాల చెల్లింపులు పూర్తికాలేదని అధికారులు చెబుతున్నారు.



త్వరలోనే సమస్యను పరిష్కరిస్తా

• శ్రీలత (జిల్లా పంచాయతీ అధికారి)

పలు గ్రామ పంచాయతీల ట్రాక్టర్ వాయిదాలు పెండింగ్‌లో పడిన విషయం ఇప్పటికే మా దృష్టికి వచ్చింది. త్వరలోనే సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయమై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో చర్చించాల్సి ఉంది. గతంలో చెక్కులను విడుదల చేయినా వాయిదాల సొమ్ము పూర్తి కాలేదని తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం. బ్యాంకు అధికారులతో మాట్లాడి వాయిదాలను పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటాం.

సంక్షిప్త సమాచారం



నివాళులర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మావల, మే23: బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని ఆదిలాబాద్ రూరల్ మండలం పిప్పల్‌దరి గ్రామంలో భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ మాజీ ప్రధానకార్యదర్శి గండ్రత్ సుజాత పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు మాడవి రాజు, వెంకట్‌రెడ్డి, ఆరే పోచ్చన్న, రసం కిస్టు, వెంకటి, కన్న ప్రభాకర్‌రెడ్డి, కేశవ్, వినోద్, దండు మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలనే అమ్మాలి

ఇచ్చోడ, మే23: రైతులకు నాణ్యత కలిగిన విత్తనాలనే విక్రయించాలని, నాసిరకం విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి కైలాష్ అన్నారు. గురువారం విత్తన, ఎరువుల దుకాణాల వ్యాపారులతో ఇచ్చోడలోని రైతువేధిక భవనంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లైసెన్స్ లేకుండా విత్తన, ఎరువులు విక్రయాలు చేపట్టవద్దని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఆయన వెంట ఎస్సై నరేష్, తహసీల్దార్ తుకారాం తదితరులు పాల్గొన్నారు.



విత్తనదుకాణాలను తనిఖీ చేస్తున్న ఏఓ, ఎస్సై

నేడే పాలిసెట్

• పరీక్షకు ఏర్పాట్లు పూర్తి
• అభ్యర్థులు గంట ముందే సెంటర్‌కు చేరుకోవాలి



పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అబ్జర్వర్

మావల, మే 23: రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు, వ్యవసాయ, వెటర్నరీ, హార్టికల్చర్, ఫిషరీస్ డిప్లొమాలలో ప్రవేశం కోసం నేడు శుక్రవారం నిర్వహించే పాలిసెట్ పరీక్షకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయినట్లు ప్రభుత్వ సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, పాలిసెట్ జిల్లా సమన్వయకర్త భరద్వాజ తెలిపారు. గురువారం పాలిసెట్ ప్రవేశ పరీక్షకు సంబంధించిన వివరాలను మీడియాతో మాట్లాడుతూ వెల్లడించారు. శుక్రవారం జరిగే పరీక్షకు జిల్లా కేంద్రంలో విద్యార్థి డిగ్రీ కళాశాల, నలంద డిగ్రీ కళాశాల, ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాల మూడుపరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా ముగ్గురు అబ్జర్వర్‌లను కేటాయించినట్లు తెలిపారు. మూడు పరీక్ష కేంద్రాల్లో 1059 విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30నిమిషాల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. గంట ముందు 10 గంటల నుంచే విద్యార్థులను అనుమతిస్తామని తెలిపారు. ఒక్క నిమిషం ఆలస్యమైన లోపలికి అనుమతి ఉండదని తెలిపారు. పదవ తరగతి సిలబస్ ఆధారంగా రెండున్నర గంటల పాటు నిర్వహించే పాలిసెట్ ప్రశ్నాపత్రంలో గణితం, భౌతిక, రసాయన, జీవ శాస్త్రంలో మొత్తం 150మార్కుల ప్రశ్నలు తెలుగు ఆంగ్లంఓ ఉంటాయని పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కులు, ర్యాంకు ఆధారంగా వివిధ పాలిటెక్నిక్ కళాశాలలు, కోర్సులలో అడ్మిషన్స్ ఉంటాయని పేర్కొన్నారు. పరీక్షకు సంబంధించి ఏర్పాట్లు పూర్తికాగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీటి సౌకర్యం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే ఏఎన్ఎంలు ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని సూచించారు.

● పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన అబ్జర్వర్

జిల్లాకేంద్రంలో పాలిసెట్ పరీక్ష కేంద్రాన్ని పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు, పాలి సెట్ అబ్జర్వర్స్ జ్యోత్స్న సందర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ అనితతో కలిసి రూమ్‌లలో నెంబర్లను వేయించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



చెలిమ నుంచి నీళ్లు తోడుతున్న బాలుడు



వాగు నీటిని ఎడ్లబండ్లలో నీటిని తెస్తున్న బాలుడు

భగవాన్‌పూర్‌లో నీటిగోస!

భీంపూర్, మే 23 : మండలంలోని గిరిజన గ్రామమైన భగవాన్‌పూర్‌లో నీటి కష్టాలు తీవ్రమవుతున్నాయి. భగవాన్‌పూర్‌లో తాగడానికి నీరు లేక సమీప చెలిమెలు కొట్టి మురికి నీటిని వాడాల్సిన పరిస్థితి నెలకొంది. పశువులకు తాగునీరు లేక ఇప్పటికే చాలామంది తమ పశువులను వేరే గ్రామాలకు అమ్మేస్తున్నారు. గ్రామంలో మిషన్ భగీరథ నీరు గత కొన్ని రోజులుగా రావటం లేదని గిరిజన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల అధికారులు వెంటనే స్పందించి ప్రత్యామ్నాయ నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.



ఆలయంలో నిర్వహించిన హోమంలో పాల్గొన్న భక్తులు

కన్నుల పండువగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం

బోథ్, మే23 : మండలంలోని కౌటా(బి) గ్రామంలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు కల్యాణాన్ని గావించారు. నూతనంగా ఏర్పాటుచేసిన విగ్రహాన్ని ఊరేగించిన అనంతరం వివాహ వేడుకను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని పలుగ్రామాల నుంచి వీరబ్రహ్మేంద్ర స్వామి భక్తులతోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న బ్రహ్మేంద్ర స్వామి భక్తులు హాజరయ్యారు.

ఉపాధి పనుల పరిశీలన

ఉట్నూర్, మే 23: మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఉపాధి కూలీలు నిర్వహిస్తున్న పనులను ఎంపీపీ పంద్రం జైవంత్‌రావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. కూలీలు చేపడుతున్న ఉపాధి పనుల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా తెలుసుకున్నారు. వేసవిఎండలు ఉన్న దృష్ట్యా ఉదయం సాయంత్రం పనులు చేయించుకోవాలని సూచించారు.



ఘన్పూర్‌లో ఉపాధి పనులు పరిశీలిస్తున్న ఎంపీపీ

AJC CLASSIFIEDS

కావలెను

★ మంచిర్యాలలోని మహేష్ గ్రాఫిక్స్‌లో పనిచేయుటకు ఫ్లెక్సీ ప్రింటింగ్‌లో అనుభవం ఉన్న ఫోటోషాప్ / కోరల్‌డ్రా డిజైనర్స్ వెంటనే కావలెను. సంప్ర : 9948159999

AJK-148593

Classifieds
మీ అభిమాన ఆంధ్రజ్యోతి దినపత్రిక కల్పిస్తోంది ఒక చక్కటి అవకాశం
ప్రతి రోజు... క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, వల్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

-: సంప్రదించవల్సిన నెంబరు :-
ఆదిలాబాద్ : 99854 11291, నిర్మల్ : 80966 77672

డ్వాక్రా సంఘాల ఆర్థిక బలోపేతానికి ప్రత్యేక చర్యలు

• బోథ్, బజార్ హత్నూర్ మండలాలకు ప్రత్యేక అధికారిగా శేషారావు నియామకం

బోథ్, మే 23: డ్వాక్రా సంఘాలలో అక్రమాలు జరుగకుం డా సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగానే బోథ్, బజార్ హత్నూర్ మండలాలకు ప్రత్యేక అధికారిగా శేషారావును నియమించింది. ఎన్నికల అనంతరం ప్రత్యేక అధికారి వెలుగు కార్యాలయంలో జరుగుతున్న పనులను డ్వాక్రా మహిళలకు చెల్లిస్తున్న రుణాలను వాటి వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే గత రెండురోజుల క్రితం బోథ్ కార్యాలయంలో గ్రామాల వారీగా గ్రూపు అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డ్వాక్రా సంఘాల మహిళల ద్వారా చేపడుతున్న పథకాలు ఆర్థిక అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యల గురించి ఆరాతీశారు. మరో వైపు డ్వాక్రా సంఘాల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా మంజూరైన ట్రాక్టర్ల వినియోగం వాటి వల్ల వస్తున్న లాభాలను డ్వాక్రా సంఘాల వారిని అడిగి తెలుసుకున్నారు. బోథ్ మండలానికి కేటాయించిన ట్రాక్టర్ ద్వారా మూడు లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు సంఘ సభ్యులు వివరించడంతో సంతృప్తి వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఆర్థిక అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. అయితే సిబ్బంది పనితీరును సైతం పరిశీలించినట్లు సమాచారం. సిబ్బంది పనితీరు మారకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తారు. మరో వైపు ఏపీఎం మాధవ్ పనితీరు మరింత మెరుగుపరచుకుని, అమ్మసంఘాల ద్వారా నిర్మాణం జరుగుతున్న పాఠశాలలను పరిశీలించాలని సూచించారు. మహిళా సంఘాల పనితీరు మరింత మెరుగుపడే అవకాశం ఉందని మహిళాసంఘాల వారు అంటున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి డ్వాక్రా సంఘాల పనితీరును లోతుగా పరిశీలిస్తూ ఉండటంతో సిబ్బందిలో సైతం గుగులురేగుతున్నది.

మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
మీ ఆత్మీయులలో.. మీ సహోద్యోగులలో... మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?
అలాంటి వారు తమ విధి నిర్వహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా శుభాభినందనలు తెలుపాలనుకుంటున్నారా ! అయితే ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో వారి ఆనందాన్ని మరింత రెట్టింపు చెయ్యండి.
అందుకు మా ప్రకటనల ప్రతినిధి మీ అందుబాటులోనే ఉన్నారు.



ఆంధ్రజ్యోతి
అందిస్తుంది సులువైన మార్గం
ఉద్యోగ విరమణ ప్రకటనలకు 25%
ఆదిలాబాద్
9985411291
నిర్మల్ : 8096677672

వైభవంగా కాల్వ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

● భక్తజన సంద్రమైన కాల్వ అడవులు ● స్వల్ప తొక్కిసలాట



అమ్మవారి మంగళ సూత్రాన్ని భక్తులకు చూపుతున్న పండితులు



స్వామివారి కల్యాణోత్సవానికి హాజరైన భక్తులు

దిలావర్‌పూర్, మే 23 : భక్తుల ఇలవేల్పు శ్రీ కాల్వ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణోత్సవం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. నరసింహస్వామి కల్యాణోత్సవానికి జిల్లా నలు మూలల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. భక్తులతో కాల్వ అడవులు జనసంద్రమయ్యాయి. స్వామివారి కోనేరులో భక్తులు పవిత్రస్నానాలు ఆచరించారు. కల్యాణోత్సవంలో భాగంగా నిర్వహించే ఎదుర్కోలు కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారు అలకబూనటం అమ్మవారి తరుపు వారు స్వామివారిని బ్రతిమిలాడి కల్యాణమండపానికి తీసుకువచ్చే తంతు భక్తులను ఆకర్షించింది. పండితులు వేదమంత్రాలు పటిస్తుండగా వేలాది మంది భక్తుల సమక్షంలో నరసింహస్వామివారు అమ్మవారికి మంగళ సూత్రధారణ చేసే ఘట్టం భక్తులను భక్తి పారవశ్యంలో ముంచింది. అనంతరం భక్తులు స్వామివారి పాదాల చెంత తలంబ్రాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. కట్న కానుకలు సమర్పించుకున్నారు.

స్వామివారిని దర్శించుకున్న ప్రముఖులు

గురువారం జరిగిన కాల్వ లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. డీసీసీ అధ్యక్షుడు కే.శ్రీహరిరావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకపూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం పాలకవర్గం సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. పోలీస్ ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. మాజీ డిప్యూటీ స్పీకర్ దివంగత నేత అయిండ్ల భీమ్‌రెడ్డి తనయుడు చంద్రమోహన్‌రెడ్డి దంపతులు వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు.

కల్యాణం అనంతరం స్వామివారి పాదాల చెంత అక్షింతలు వేసేందుకు భక్తులు పోటీ పడ్డారు. దీంతో కొంత తొక్కిసలాట జరిగింది. పోలీసులు ప్రత్యేక చొరవతో కోనేరు వద్ద భద్రతలను కట్టుదిట్టం చేశారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్మల్ రూరల్ సీఐ శ్రీనివాస్, దిలావర్‌పూర్ ఎస్సై సుమాంజలి, నర్సాపూర్(జి) ఎస్సై హన్మండ్లు, నిర్మల్ రూరల్ ఎస్సై సాయికుమార్‌లు భద్రతను పర్యవేక్షించారు.

ముగిసిన నరసింహస్వామి జయంతి వేడుకలు



భైంసా, మే 23 : పట్టణంలోని నర్సింహనగర్ కాలనీ పరిధిలో గల పుణ్య క్షేత్రమైన నరసింహస్వామి ఆలయంలో బుధవారం ప్రారంభమైన నరసింహస్వామి జయంతి వేడుకలు గురువారం ముగిసాయి. వేడుకల ముగింపును పురస్కరించుకొని ఆలయ నిర్వాహకులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన అన్నదాన కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. పట్టణ పరిధిలోని భక్తులే కాకుండా సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ముగింపు వేడుకల్లో పాల్గొన్ని భక్తిశ్రద్ధలతో పూజ కార్యక్రమాలు నిర్వహించారు.



అందకూర్‌లో లక్ష్మీ నర్సింహస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

కుంటాల : మండలంలోని అందకూర్ గ్రామంలో లక్ష్మీ నర్సింహస్వామి మందిరంలో కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సదాశివ్ జోషి ఆధ్వర్యంలో ఉదయం నుండే నర్సింహస్వామికి అభిషేకం, అర్చన, హోమం తదితర కార్యక్రమాలు నిర్వహించి నర్సింహస్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కల్యాణమహోత్సవానికి గ్రామం నుండే కాకుండా మండలాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మున్సిపల్ కార్యాలయంలో

అవినీతి, అక్రమాలను సహించేది లేదు

● వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్



భైంసా, మే 23 : మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణ అనుమతులు, ధృవీకరణ పత్రాల జారీతో పాటు ఎలాంటి ప్రక్రియలోనూ అవినీతి,అక్రమాలను సహించబోమని భైంసా మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావ్, బిల్ కలెక్టర్ విద్యాసాగర్ ఏసీబీకి పట్టుబడిన నేపథ్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కమిషనర్ వెంకటేశ్వరరావ్ మున్సిపల్ కార్యాలయంలో కాకుండా బయటి ప్రదేశాల్లో నోటీసులు టైప్ చేయించి వాటిని జారీ చేస్తూ అవినీతి,అక్రమాలకు పాల్పడ్డట్లుగా గుర్తించామన్నారు. ఇందుకు మున్సిపల్ కార్యాలయంలోని సానిటర్ విభాగానికి చెందిన జవాన్ గంగాచారి, బిల్ కలెక్టర్ విద్యాసాగర్‌లు కమిషనర్‌కు పూర్తి స్థాయిలో తోడ్పాటునిచ్చారని వెల్లడించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావ్, జవాన్ గంగాచారి శానిటేషన్ విభాగంలో భారీగా అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు. పలువురు రెగ్యులర్ సానిటేషన్ సిబ్బంది విధులకు గైర్హాజరుగా ఉన్నప్పటికీ హాజరైనట్లుగా వివరాలు నమోదు చేసి వేతనాలు చెల్లిస్తూ వారి వద్ద నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసారని పేర్కొన్నారు. సంబంధిత విషయాన్ని పూర్తి వివరాలు,ఆధారాలతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి జవాన్ గంగాచారిపై చర్యలు తీసుకునేలా వ్యవహరిస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఎలాంటి పని విషయములోనైనా అధికారులు, సిబ్బంది వేధించిన, డబ్బులు అడిగిన తనను నేరుగా సంప్రదించాలని, సమస్యలను పరిష్కరిస్తానని వెల్లడించారు.

మున్సిపల్ కార్యాలయపు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విధులను నిబద్ధతతో వ్యవహరించాలని భైంసా మున్సిపల్ వైస్ చైర్మెన్ జాబీర్ అహ్మద్ సూచించారు. గురువారం చైర్మెన్ చాంబర్‌లో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే పట్టణవాసుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ధృవీకరణ పత్రాల జారీతో పాటు అనుమతులు మంజూరి, సమస్యల పరిష్కారం ప్రక్రియల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా.. డబ్బులు అడిగినా.. అధికంగా చార్జీలు వసూలు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల
LOVE ME చిత్రంతో పునఃప్రారంభమవుతున్న థియేటర్స్
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.00,10.30,1.00,3.30,6.00,8.30,11.00
ఎం.పి మాల్ - కాచిగూడ 10.50,1.50,4.50,7.50,10.50
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.40,7.35,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.00,1.05,1.20,4.05,4.25,7.00,7.15,10.00,10.25
జీఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.30,4.30,7.30,10.30
వెక్టెస్ సత్య - కవాడిగూడ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,5.00,7.55,10.50

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.05pm
PVR ఎస్2 నోవ - మల్లాపూర్ 7.10pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 5.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.05am
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.50am
సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.35pm
మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 12.10pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35pm
ఎస్2 70 - వరంగల్ 9.10pm | 11.25am | శ్రీనివాస 70ఎంఎం - కరీంనగర్
LIGHTHOUSE CINE MAGIC 9246547212

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 6.00,9.00
వెంకటేశాయ 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 2.40pm
SRI LAKSHMI PICTURES RELEASE 9885291789

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.15
CONTACT: 7799172022

విజయవంతమైన 2వ వారం



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్ 11.30am
NTR CINEMAS & RUSHIKESHWAR FILMS 9030161717, 9849076540

నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 12.05pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 5.10pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
INOX జీఎస్ఎమ్ - మదీనగూడ 11.00am
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.15am
INOX వెక్టెస్ సత్య - కవాడిగూడ 2.00pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.35pm
SUCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.35pm
జీఎస్ఎమ్ - మదీనగూడ 2.20pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05am
వెక్టెస్ సత్య - కవాడిగూడ 11.15am
SKML MOTION PICTURES Through GANESH BHARI 9296509333

విజయవంతమైన 4వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 4వ వారం



AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.20pm
INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 6.40pm
Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50,5.05
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.50pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.45,4.50
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.40pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40pm
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.45,9.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.30pm
GLOBAL CINEMAS LLP



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా

31లోగా మరమ్మతు పనులు పూర్తిచేయాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా

మావల, మే23: అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలో భాగంగా చేపడుతున్న మరమ్మతు పనులను మే 31లోగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ రివ్యూ మీటింగ్ సంబంధిత అధికారులతో నిర్వహించి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీకి వచ్చిన నిధులను సద్వినియోగం చేసుకుని పాఠశాల రూపురేఖలు మార్చాలని అన్నారు. ప్రభుత్వపాఠశాల, ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్స్‌లలో టాయిలెట్స్ మరమ్మతులు, పెయింటింగ్స్, మౌలిక వసతుల పనులన్నీ నాణ్యతగా ఉండాలని, అలాగే వర్షాలు కురిసే సమయాల్లో లీకేజీలు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నింటినీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధితపాఠశాల ప్రధానోపాధ్యాయులు అత్యవసరమైన పనులను గుర్తించి వాటిని చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఎక్కడెక్కడ రీపేర్స్ మేజర్ పనులు అవసరమో ఆ వివరాలు సమర్పించినట్లు చెప్పారు. దానికి అనుగుణంగా పనులు చేపట్టాలని, ఇంకాపనులు ప్రారంభించని చోట త్వరగా ప్రారంభించి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఎంపీవో, ఈఈ, ఎంఈవో, ఏపీఎంలు టీమ్‌గా వెళ్లాలని అన్నారు. ఈజీఎస్‌లో చేపడుతున్న పనులపై దృష్టిసారించాలని, ముఖ్యంగా టాయిలెట్స్ మరమ్మతులు, నిర్మాణ పనులపై డీపీవో, సీఈవోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పనులలో నిర్లక్ష్యం వహించిన గడువులోగా పనులు జరగకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్షా సమావేశంలో విద్యాశాఖ అధికారి ప్రణీత, డీపీవో, డీఎల్‌పీవోలు, డీడీటీడబ్ల్యూ, ఎంఈవోలు, పెయింటింగ్స్ ఏజెన్సీస్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు, ఎంపీవో, ఈఈలు, డీఈఈలు, ఏఈఈలు తదితరులు పాల్గొన్నారు.

27న ఈఎంఆర్ఎస్‌లో కౌన్సెలింగ్

ఉట్నూర్, మే23: గిరిజన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, సిర్పూర్‌టిలలో కొనసాగుతున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి పదో తరగతి ఉత్తీర్ణులైన గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు ఇంటర్‌లో ప్రవేశం కోసం ఈనెల 27న ఉట్నూర్ ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ గంగాధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీబీఎస్ఈ ఆంగ్ల మాధ్యమాలల్లో ప్రవేశాలు ఉంటాయని, దరఖాస్తులు చేసుకున్నవారు అన్ని జిరాక్స్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

ఇంద్రవెల్లి, మే23: ఫర్టిలైజర్ దుకాణ యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండలకేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాప్‌లను వ్యవసాయ శాఖ అధికారి గణేష్, ఎస్సై దుబ్బాక సునీల్‌లతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగావారు లైసెన్స్, క్రయవిక్రయాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం దుకాణం నిర్వాహకులతో స్థానిక రైతు వేదికలో సమావేశం నిర్వహించారు. ఎరువులు, విత్తనాలు కొన్న ప్రతీ రైతుకు పేరు, ఊరు, నిర్ణీత ధర, ఫోన్ నెంబర్‌లతో కూడిన రశీదు ఇవ్వాలని ఆదేశించారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు, ఎరువులు ఎవరైనా విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు చేయడమే కాకుండా కేసులు పెడతామన్నారు.

'ప్రతిఒక్కరూ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి'



మాట్లాడుతున్న సీనియర్ పిరమిడ్ మాస్టర్ సునీత



బుద్ధవిహార్ పూజలు నిర్వహిస్తున్న సంఘ సభ్యులు



సోనాలలో పాల్గొన్న బౌద్ధ సొసైటీ సభ్యులు

తలమడుగు, మే23 : జ్ఞానప్రదాత గౌతమ బుద్ధుడు చూపిన ధ్యాన మార్గంలో ప్రతిఒక్కరూ నడుచుకోవాలని సీనియర్ పిరమిడ్ మాస్టర్ నాగుల సునీతవెంకట్ కోరారు. గురువారం తలమడుగు మండల కేంద్రంలో శ్రీ సద్గురు పూలాజీ బాబా ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సప్త ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన అధ్యాత్మిక ఆత్మజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ బహుజ్ఞాన ప్రదాత, అహింస మార్గం మార్గదర్శకుడు.. గౌతమ బుద్ధుడు నేర్పిన ధ్యాన మార్గంలో ప్రతిఒక్కరూ మార్చుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నేటి సమాజంలో శాస్త్రసాంకేతికంగా ఎంత ఎదిగినా.. మనిషికి మానసిక ప్రశాంతత దొరకడం లేదన్నారు. అందుకు ప్రతిఒక్కరూ సద్గురులు సూచించిన అధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని పేర్కొన్నారు. అంతేకాకుండా తలమడుగు ధ్యానకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక ఆత్మజ్ఞాన సదస్సు ద్వారా గ్రామంలో ధ్యాన ప్రచారంతో పాటు ఆధ్యాత్మిక మార్గం నడుచుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ధ్యాన మందిర కమిటీ అధ్యక్షుడు కాటిపెల్లి సురేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అశోక్, కోశాధికారి సునీతారెడ్డి, సప్త నిర్వాహకులు కాటుపల్లి రాధాబాయి, ఈశ్వర్‌రెడ్డి, రమేష్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఇంద్రమ్మ, అనిత, భోజమ్మా, కేశవ్, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

బోథ్: బుద్ధుడు చూపిన మార్గంలో ప్రతిఒక్కరు నడవాలని బౌద్ధ సొసైటీ మండల అధ్యక్షుడు అమృతరావు పేర్కొన్నారు. బుద్ధుని జన్మదినాన్ని పురస్కరించుకొని మండలంలోని సోనాల గ్రామంలో అంబేద్కర్ సంఘం బౌద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా బౌద్ధ విహార్‌లో పంచశీల పతాకా విష్కరణ గావించారు. ఈ సందర్భంగా వృద్ధులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బుద్ధుడు జ్ఞానమార్గం మాధ్య మార్గం అష్టాంగ మార్గం ద్వారా ప్రజలను సత్య అన్వేషణ వైపు కొనసాగించారన్నారు. కోరికలతో దుఃఖం కష్టం ఉంటుందని కోరికలను జయించినప్పుడే మానవ జీవితం సార్థకమవుతుందన్నారు. బౌద్ధమతం నేడు ప్రపంచవ్యాప్తంగా ఎన్నోదేశాల్లో విస్తరించిందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భగత్, ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, భక్షుల రమేష్, మద్దెల మహేష్, సోమన్న, కిరణ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: ప్రజలు సుఖశాంతులతో జీవించడానికి బుద్ధుడు సూచించిన మార్గమే శరణ్యమని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి వాగ్మార్ కామరాజ్ అన్నారు. బుద్ధ పూర్ణిమను పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని బుద్ధానగర్ కాలనీలోని పంచశీల బుద్ధ విహార్, మిలింద్‌నగర్ కాలనీలోని త్రిరత్న బుద్ధవిహార్, ప్రబుద్ధనగర్ కాలనీలోని సామ్రాట్, అశోక్ బుద్ధ విహార్‌లో బుద్ధ భగవాన్ ప్రతిమలతో పాటు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవాళికి శాంతి సందేశం అందించిన దూత గౌతమ బుద్ధుడని కొనియాడారు. కార్యక్రమంలో సోమోరే గౌతమ్, మాస్కే రాజవర్ధన్, మహామాయ ఉపాసిక సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

● భారీ వర్షం, ఈదురుగాలులతో పంట నష్టపోయిన రైతులు, ఇల్లు నష్టపోయిన బాధితులను పరామర్శించిన నాయకులు

● తక్షణ సాయం కింద నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని కలెక్టర్‌కు వినతి

తలమడుగు, మే 23: పంట నష్టపోయిన రైతులు, ఇల్లు కోల్పోయిన ప్రజలు అధైర్యపడొద్దని, ప్రభుత్వం నుంచి సాయం అందేలా తాము అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సుగుణ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం తలమడుగు మండలంలో బుధవారం గిరిజన గ్రామాల్లో మధ్యాహ్నం భారీ వర్షం కురి ఈదురు గాలులతో చెట్లు విరిగి ఇల్లు కోల్పోయిన, పంటలు నష్టపోయిన బాధిత కుటుంబాలను గురువారం ఆమె పరామర్శించి వారికి భరోసా కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడవద్దని, అకాల వర్షం, ఈదురు గాలుల వానతో దెబ్బతిన్న పంటలు నష్టపోయిన రైతులను, ఇల్లు దెబ్బతిన్న కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడే గజేందర్ తో కలిసి తలమడుగు మండలంలోని జరి, పూణగూడ, మందగూడ, ఉమ్రి, టీ తదితర గ్రామాల్లో అకాల



బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వర్షంతో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ప్రజలు అధైర్యపడవద్దని, మన ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని నష్టపోయిన రైతులను, కుటుంబాలను ఆదుకుంటామని భరోసా కల్పించారు. అనంతరం ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చేరుకుని జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందించి తక్షణమే బాధితులకు నష్ట పరిహారం అందించి నిత్యావసర సరుకులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో తలమడుగు ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ, రాజేశ్వర్, సుంకిడి ఎంపీటీసీ వెంకన్న యాదవ్, నాయకులు గంగారాం, తిరుపతి, పోశెట్టి, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌లో తడిసిన ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

ఉట్నూర్, మే23: మండలంలోని బీర్సాయిపేట, శాంతినగర్ గ్రామ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామాల దేవి పరిశీలించారు. రైతులు ఆందోళన పడొద్దని, రైతులకు మేలుచేసేలా తడిసిన ధాన్యం కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. అమె వెంట పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సంధ్యరాణి, డిఎస్ఓ కిరణ్ తదితరులు ఉన్నారు.

రిమ్స్ ఆసుపత్రికి నిరంతర విద్యుత్ సరఫరా

● విద్యుత్ శాఖ ఎస్ఈజేఆర్ చౌహాన్

మావల, మే 23: జిల్లాకేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి నిరంతరంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని విద్యుత్ శాఖ ఎస్ఈ జేఆర్ చౌహాన్ అన్నారు. గురువారం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జయసింగ్‌తో కలిసి ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా పలు సమస్యలపై చర్చించారు. రిమ్స్ ఆసుపత్రి పరిసరాలలోనే సబ్‌స్టేషన్ ఉందని, దీంతో విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. ఆసుపత్రిలో 7జనరేటర్లలో రెండింటికి మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఘనంగా వైశాఖ పౌర్ణమి వేడుకలు



స్వామివారికి కల్యాణం జరుపుతున్న పండితులు

ఆదిలాబాద్, (ఆంధ్రజ్యోతి), మే23: వైశాఖ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలో ప్రసిద్ధ ఆలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. ఉదయంనుంచే ఆయా ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఇందులో భాగంగానే అతిపురాతన శ్రీరామ సత్యనారాయణ స్వామి దేవాల యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఉదయం లక్ష్మీగణపతి సహిత సుదర్శన హోమంతోపాటు సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని భక్తులు ఆచరించారు. ఇందులో భాగంగా 108 జంటలు వ్రతంలో పాల్గొనగా పండితుల సూచనల మేరకు పూజలు జరిపారు. సత్యనారాయణ వ్రతం విశిష్టతను వివరిస్తూ పూజాది క్రతువులు జరిపించారు. అనంతరం స్వామి వారి కల్యాణ ఘట్టం కమనీయంగా సాగింది. వందలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో కల్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా జరి పించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ స్వామివారి కల్యాణం కమనీయంగా సాగింది. వైశాఖ పౌర్ణమి ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించిన పండితులు, తీర్థప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. భారీ ఎత్తున హాజరైన భక్తులు స్వామివారి నామస్మరణ చేస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు.



ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



కల్లూరులో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ వీణ

కుంటాల, మే, 23 : ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని భైంసా ఏడీఏ వీణ అన్నారు. గురువారం కల్లూర్ గ్రామంలో గల దత్తాత్రి ఎరువులు విత్తనాల దుకాణాన్ని వారు తనిఖీ చేశారు. రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. అంతేగాకుండా పత్తి విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా రశీదు పొందాలని సూచించారు. ఈమె వెంట ఏడీఏ టెక్నికల్ విద్యాసాగర్, కుంటాల వ్యవసాయాధికారి సోమలింగారెడ్డి, తదితరులు ఉన్నారు.

ఆదివాసీ గూడాల్లో పెద్ద దేవుడి పూజలు



పెద్ద దేవుడిని ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న ఆదివాసీలు



నూతన దంపతులను పరిచయం చేస్తున్న గ్రామపెద్దలు

సిరికొండ, మే23: భిన్నజాతుల సమాహారం ఆదివాసీ గిరిజనులు, వారి ఆచార సంప్రదాయాలు సంస్కృతికి ప్రతిరూపాలు. పండగలేవైనా ఐక్యతరాగంతో ఆచరించే సంస్కృతి ప్రత్యేకమైంది. అడవితల్లి ఒడిలో గిరిజనులు జరుపుకునే అందమైన పండగలు వారి సంస్కృతికి ప్రతిరూపాలు. దాంట్లో భాగంగా తెలంగాణ ప్రాంత ఆదివాసీల ఆచారాలు, సంప్రదాయాలు, కళలు, పండగలు వారి ఐక్యతకు చిహ్నాలు. గురువారం సిరికొండ మండలంలోని కోసుపటేల్‌గూడ గ్రామానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహరాష్ట్రకు చెందిన ఆదివాసీలు అధికసంఖ్యలో తరలివచ్చి తమ పెద్దదేవుడికి వారి ఆచార సంప్రదాయాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగేర్ పెందూర్ వంశీయులు కోసుపటేల్‌గూడలో పెద్ద దేవుడిని ఆదివాసీ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని వీధుల గుండా ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాల నడుమ డోలు, వాయిద్యాలతో ఊరేగింపుగా నృత్యాలు చేస్తూ గ్రామకటోడ ఇంటి వద్దకు తీసుకెళ్లారు. అక్కడే కొత్తగా పెళ్ళైన దంపతులను బేటి కార్యక్రమం ఏర్పాటుచేశారు. అనంతరం పెందూర్ వంశీయులు తమ పెద్దదేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈరోజు సాయంత్రం ఆదివాసీలు గంగాజలంతో స్నానం ఆచరించి, రాత్రి, తెల్లవారు జామున ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని గ్రామపటేల్ కుమ్రం రావుజీ తెలిపారు. కార్యక్రమంలో మహారాష్ట్రతోపాటు జిల్లాలోని దాదాపు 300 కుటుంబాలకు చెందిన ఆదివాసీలు, ఆయా గ్రామాలకు చెందిన కటోడలు పెందూర్ ఆనంద్ రావ్, పెందూర్ జంగు, పెందూర్ బందు, గ్రామపటేల్ కుమ్రం రావుజీ, దేవరి జంగుబాపు, కోసేరావ్, కుమ్రం జనార్దన్, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

● ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న డీఐఈవో జాదవ్ పరుశురామ్

భైంసా, మే 23: ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లమెంటరీ పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందుకోసం గాను డీఐఈవో జాదవ్ పరుశురామ్ నేతృత్వంలోని అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. సప్లిమెంటరీ పరీక్షలకు మొత్తం 5417 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. ఇందులో మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 3033, వోకేషనల్ విద్యార్థులు 383 మంది ఉన్నారు. ఇక ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1690 మంది, వోకేషనల్ విద్యార్థులు 311 మంది ఉన్నారు.

పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల కోసం గాను జిల్లాలో మొత్తం 13 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఎనిమిది ప్రభుత్వ, ఐదు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒక్కరు చొప్పును 13 మంది చీఫ్ సూపరిండెంట్లను, 13 మంది డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించారు. ఒక డీఈసీ స్క్వాడ్, ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, రెండు సిట్టింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు పోలీసు, రెవెన్యూ శాఖల నుంచి తనిఖీ బృందాలు పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టానున్నాయి. గురువారం డీఐఈవో జాదవ్ పరుశురామ్ జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించి నిర్వాహణాధికారులకు నిర్వాహణ వ్యవస్థపై దిశనిర్దేశం చేశారు. ఆయా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు తమ తమ కేంద్రాల్లో పరీక్షల ఏర్పాట్లను పూర్తి చేశారు. లోటు పాట్లకు తావులేకుండా పరీక్షలు ఆద్యాంతం సజావుగా కొనసాగేందుకు ప్రణాళికబద్ధమైన పకడ్బందీ చర్యలు చేపట్టారు.

'అధిక ధరలకు విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు'

భైంసా, మే 23 : విత్తనాలపై కృత్రిమ కొరత సృష్టించిన , అధిక ధరలకు విక్రయించిన చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి అంజీ ప్రసాద్ పెర్కొన్నారు. గురువారం భైంసా ఏడీఏ కార్యాలయంలో పట్టణ విత్తన విక్రయదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతన్నలు సాగు చేసేందుకు గాను అన్ని రకాల పంటల విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. నకిలీ విత్తనాలను జోలికి వెళ్లకుండా నాణ్యతమైన విత్తనాలను విక్రయించాలని పెర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతన్నలకు రసీదు తప్పనిసరిగా అందించి అందులో పూర్తి స్థాయి వివరాలను నమోదు చేయాలన్నారు. రోజు వారి స్టాక్ వివరాలతో బోర్డుల నిర్వాహణను చేపట్టాలన్నారు. నకిలీ విత్తన విక్రయాల కట్టడికి పకడ్బందీ చర్యలు చేపట్టామని పెర్కొన్నారు.

మండల, జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ బృందాలు నిత్యం తనిఖీలు చేపట్టేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించామని వివరించారు. ప్రభుత్వ నియమ,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని వివరించారు. ఇందులో భైంసా టౌన్ పోలీసు సీఐ రాజారెడ్డి , డీఏవో కార్యాలయ ఏడీఈ విద్యా సాగర్ , భైంసా ఏడీఈ వీణ, సామ లింగారెడ్డిలతో పాటు వ్యవసాయాధికారులు, పట్టణ డీలర్లు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

సారంగాపూర్, మే 23 : మండలంలో గల జౌలి, స్వర్ణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ సంబంధిత అధికారులకు, కొనుగోళ్ల నిర్వాహకులకు ఆదేశాలను జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలలో గోనె సంచుల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదేనని పేర్కొన్నారు. ఈయన వెంట రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

నిర్మల్ కల్చరల్, మే 23 : జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ అధికారులను డిమాండ్ చేశారు. గురువారం ప్రజా సంఘాల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ముందస్తు ఫీజుల వసూళ్లు ప్రారంభించాయని ఆరోపించారు. ఫీజులను చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. పదో తరగతి విద్యార్థుల నుండి సర్టిఫికెట్ల జారీ కోసం ఫీజులు వసూలు చేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా నాయకుడు సతీష్ పాల్గొన్నారు.

కొత్త జిల్లాల రద్దు ఆలోచన సరికాదు : బీఎస్పీ


నిర్మల్ కల్చరల్, మే 23 : రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను రద్దు చేస్తామని ఆలోచన సరికాదని, దానిని విరమించుకోవాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి డి. జగన్మోహన్ డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నూతన కలెక్టరేట్ నిర్మించి, మౌలిక సదుపాయాలు కల్పించిందని తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలన్నారు. నాయకులు రాజేశ్వర్, ఎస్కే లక్ష్మీ, సాగర్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

'మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి'

నిర్మల్ కల్చరల్, మే 23 : హైకోర్టు ఆదేశాల ప్రకారం మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మన ముదిరాజ్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షుడు బొజ్జ నారాయణ డిమాండ్ చేశారు. గురువారం వారు నిర్మల్ మత్స్యశాఖ ఏడీని కలిసి సమస్యలపై చర్చించారు. మత్స్యకారులకు సంబంధించిన 26 అంశాలపై హైకోర్టు సూచనల మేరకు ప్రభుత్వ కార్యదర్శులతో కమిటీ ఏర్పాటు చేసి వివాదాలు పరిష్కరించాలన్నారు. చెరువులలో ఉచిత చేప పిల్లలు వేసే అంశాన్ని పరిశీలించాలని కోరారు. చేపల చెరువులపై పూర్తి అజమాయషి కోసం సభ్యత్వం కల్పించాలన్నారు. గతంలో వేసి మత్స్యకారుల కమిటీలు రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేయాలని కోరారు. నిర్మల్ జిల్లా కన్వీనర్ జక్కుల నాగరాజు, రవీందర్, కొమురయ్య, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.

'ఆపరేషన్ కగార్'ను వెంటనే నిలిపివేయాలి

ఖానాపూర్, మే 23 : చత్తీస్‌గడ్ అటవీ ప్రాంతంలో బీజేపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపి వేయాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం ఖానాపూర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.



ప్రాజెక్టు లెక్కలపై అయోమయం



- కడెం ప్రాజెక్టులోకి వచ్చే వరద ప్రవాహంపై గందరగోళం
- ప్రతీయేటా వర్షకాలంలో అధికారులకు ప్రాణసంకటం
- వరద ఉధృతిని నిర్ధారించలేకపోతున్న అధికారులు
- ప్రాజెక్టులకు ఇక్కట్లు
- గేజింగ్ స్టేషన్‌లు, సెన్సార్‌లు లేకపోవడమే అసలు సమస్య

నిర్మల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి జిల్లాలోని పలు సాగునీటి ప్రాజెక్టులకు ప్రతీయేటా వర్షకాలంలో వచ్చే వరద నీటిప్రవాహం లెక్కలు గతి తప్పుతున్నాయని అంటున్నాయి. ఎగువప్రాంతం నుంచి ఎంత మేరకు దిగువన గల ప్రాజెక్టుల రిజర్వాయర్‌లోకి వరదనీరు వస్తుందనే విషయంపై స్పష్టత కరువవుతున్న కారణంగా అధికారులు ప్రవాహ తీవ్రతతోనే లెక్కకట్టాల్సి వస్తుందని అంటున్నారు. గత ఏడాది వర్షాకాలంలో వరదల కారణంగా జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు వచ్చిన వరద ప్రవాహపు లెక్కలు ఇరిగేషన్‌శాఖలో చర్చనీయాంశమవుతున్నాయి. కడెం ప్రాజెక్టుకు ఎగువ నుంచి వచ్చిన వరద నీటి ప్రవాహపు లెక్కలు తలో రకంగా ఉంటున్నాయని అంటున్నారు. సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) ఒక రకంగా, స్థానిక ఇరిగేషన్ అధికారులు మరోరకంగా వరద ప్రవాహపు లెక్కలు చెబుతుండడంతో గందరగోళంగా నెలకొంటుందని అంటున్నారు. అలాగే స్వర్ణ, గడ్డెన్నవాగు ప్రాజెక్టుల పరిస్థితి కూడా ఇదే రకంగా మారిందని అంటున్నారు. ఈ రెండు ప్రాజెక్టుల్లోకి ఇటీవల భారీ వర్షాల కారణంగా పెద్దఎత్తున ఎగువ నుంచి వరదనీరు ప్రవహించింది. అయితే ఈ ప్రాజెక్టుల్లోకి వచ్చిన వరద ప్రవాహపు నీటిలెక్కలపై కూడా స్పష్టత కొరవడిందని అంటున్నారు. భారీవర్షాల సమయంలో సంబందిత ఇంజనీర్‌లు, ప్రాజెక్టుల వద్దనే ఉండి వరద ఉధృతిని ఊహించుకొని దిగువకు నీరు విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అంటున్నారు. ఈ ముఖ్యంగా ఈ ప్రాజెక్టుల్లో ఎగువ భాగాన రెయిన్‌గేజ్ స్టేషన్‌లు గాని, సెన్సార్‌లు గాని లేకపోవడమే ఈ సమస్యకు ప్రధాన కారణంగా చెబుతున్నారు. అయితే కడెం ప్రాజెక్టుకు ఎగువ భాగాన మాత్రం రెయిన్‌గేజ్ స్టేషన్‌లు ఉన్నప్పటికీ ఈ స్టేషన్‌లను కడెం ప్రాజెక్టుకు అనుసంధానం చేయకపోవడంతో కురిసిన వర్షం లెక్కలకు అనుగుణంగా ఎంత మేరకు వరద ప్రాజెక్టులోకి వస్తుందోనన్న సమాచారం తెలుసుకోవడం కష్టంగా మారుతుందని అంటున్నారు. గత ఏడాది వరదసమయంలో ప్రాజెక్టులోకి 6లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని ఇరిగేషన్ అధికారులు స్పష్టం చేస్తుండగా, సెంట్రల్ వాటర్ కమిషన్ మాత్రం 4.94లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చిందని చెబుతుండడంతో నీటిలెక్కలపై స్పష్టత కరువవుతోందని అన్నారు. ముఖ్యంగా ప్రాజెక్టు రిజర్వాయర్‌లలో పెద్దఎత్తున పూడిక చేరుకోవడంతో నిల్వ సామర్థ్యం క్రమంగా తగ్గిపోతుందని అంటున్నారు. ఈ ప్రాజెక్టుల్లో ఎంత మేర పూడిక చేరుకుందోననే అంశంపై ఇప్పటికి స్పష్టత లేదంటున్నారు. దీని కారణంగానే ఒక్కో ప్రాజెక్టు గరిష్ఠ నీటిమట్టం కనిష్ఠ నీటి మట్టాల మధ్యపూడిక కారణంగా తేడా వస్తుందని అంటున్నారు. ఈ తేడానే అసలు సమస్యకు కారణమవుతోందని అంటున్నారు. ఎగువ నుంచి వచ్చే వరదను లెక్కలోకి తీసుకోకుండా దిగువకు రిజర్వాయర్‌లో నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కావడమే కాకుండా రిజర్వాయర్‌లోని విలువైన నీరు కూడా వృధాగా గోదావరి పాలవుతుందని అంటున్నారు. పూడిక కారణంగా నీటి మట్టాల లెక్కలు సక్రమంగా తెలియక కాలువలకు నీటి విడుదల విషయంలో కూడా సమతూల్యత లోపిస్తుందన్న వాదనలున్నాయి. ఎగువ నుంచి ఒకేసారి వరదప్రవాహం ఎంత మేరకు వస్తుందో తెలియక ఒకేసారి ప్రాజెక్టు గేట్లు ఎత్తివేయడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమవుతున్న సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి. గతంలో నిర్మల్ పట్టణంలోని జీఎన్‌ఆర్ కాలనీ కూడా ఇలాగే నీటమునిగిన సంగతి తెలిసిందే. స్వర్ణప్రాజెక్టుకు వరదపోటు తీవ్రం కావడంతో ప్రవాహ ఉధృతి తెలియక ఒక్కసారిగా ఆ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. దీంతో లోతట్టు ప్రాంతాలన్ని జలమయమయ్యాయి. అలాగే కడెం, గడ్డెన్న వాగుప్రాజెక్టుల్లో కూడా ఇలాగే వరదప్రవాహం పెరిగిపోవడంతో ఒకేసారి గేట్ల నుంచి నీటిని విడుదల చేశారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో దాదాపు రూ.5కోట్ల విలువైన విద్యుత్ స్థంభాలు, టవర్‌లు నేలమట్టమయ్యాయి.

గేజింగ్ స్టేషన్‌లతో లింకేజీ లోపం..

స్వర్ణ, గడ్డెన్న వాగుప్రాజెక్టుల ఎగువ భాగాన రెయిన్ గేజింగ్ స్టేషన్‌లు లేకపోవడంతో వరదఉధృతి తెలియడం లేదంటున్నారు. దీంతో రెండు ప్రాజెక్టుల రిజర్వాయర్‌లోకి ఎంత మేరకు వరద వస్తుందోనన్న విషయం తెలుసుకునేందుకు ఇంజనీరింగ్ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. వరద తీవ్రతను తెలుసుకోవడంలో ఆలస్యం జరిగితే లోతట్టు ప్రాంతాలకు పెద్ద ఎత్తున జరుగుతున్న సందర్భాలు కూడా చాలానే ఉన్నాయి. దీంతో పాటు కడెం ప్రాజెక్టుకు సంబంధించి ఎగువ భాగానికి గేజింగ్‌స్టేషన్‌లు ఉన్నప్పటికీ ఆ గేజింగ్‌లతో ఈ ప్రాజెక్టుకు అనుసంధానం లేకపోవడం సమస్యకు కారణమవుతోందని అంటున్నారు. ఎగువన గేజింగ్‌స్టేషన్‌లు ఉండడంతో వర్షకాలంతో పాటు వరద ఉధృతిని కూడా తెలుసుకునే అవకాశం ఉంటుంది. అయితే ఇక్కడి ప్రాజెక్టుకు గేజింగ్‌స్టేషన్‌లతో అనుసంధానం లేని కారణంగా వరద ఉధృతిని తెలుసుకోవడం కష్టంగా మారింది. ఇందులో భాగంగానే గత వరదల సమయంలో నీటి ప్రవాహ ఉధృతిని తెలుసుకోవడం అధికారులకు ఇబ్బందికరమైంది. అర్ధరాత్రి వరకు కడెం ప్రాజెక్టులోకి వరద ఎంత మేరకు వస్తుందోనన్న విషయం తెలియక అటు అధికారులు ఇటు లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఇప్పటికైనా ఎగువన గల గేజింగ్‌స్టేషన్‌లను కడెం ప్రాజెక్టుకు అనుసంధానం చేయాలని, అలాగే స్వర్ణ, గడ్డెన్నవాగు ప్రాజెక్టులపై సెన్సార్‌లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పక్కా ప్రణాళిక లేకనే..

ప్రాజెక్టులోకి వరదనీటి ప్రవాహం లెక్కలతో పాటు ఆ ప్రవాహాన్ని నిల్వ చేసుకోవడం అలాగే దిగువకు వదిలి వేయడం లాంటి అంశాలపై సరియైన ప్రణాళికలు లేకపోవడం శాపంగా మారుతోంది. ప్రతీయేటా వరద ఉధృతి పెరుగుతూనే ఉండడం సహజమవుతోంది. అయితే దానికి అనుగుణంగా లెక్కలు కట్టడంలో యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలున్నాయి. దాదాపు రెండు నెలల పాటు వర్షాలు తీవ్రంగా కురుస్తుండడం దానికి అనుగుణంగా వరద పోటెత్తడం సహజమవుతోంది. వరద లెక్కలపై సారూప్యత లేని కారణంగా వందల టీయంసీల నీరు దిగువకు వృధాగా వదలాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం వరదను వృధా కానివ్వకుండా కాపాడుకొని ఆ నీటిని ప్రాజెక్టుల ద్వారా ఖరీఫ్, రబీసీజన్‌లకు అందించే దిశగా పకడ్బందీ కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. దీని కోసం గానూ ప్రభుత్వం పకడ్బందీగా సాంకేతిక పరమైన చర్యలు చేపట్టాలని పలువురు సూచిస్తున్నారు.

గౌతమబుద్ధుడి జీవితం ఆదర్శంగా తీసుకోవాలి

- నిర్మల్‌లో ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు




బుద్ధ జయంతిలో పాల్గొన్న సభ్యులు

నిర్మల్ కల్చరల్, మే 23 : ప్రపంచ శాంతిమూర్తి గౌతమ బుద్ధుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆయన చూపిన మార్గంలో నడవాలని పలువురు పిలుపునిచ్చారు. గురువారం సోఫీనగర్‌లోని బుద్ధ విహార్‌లో బుద్ధ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుద్ధ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ప్రపంచ శాంతిదూతగా పేరొందాడని బుద్ధుడిని ఆరాధిస్తారన్నారు. గొప్ప మానవతావాది అని, నిశ్శబ్ద విప్లవ మహనీయుడని అభివర్ణించారు. కమిటీ అధ్యక్షుడు కే. వెంకట్ స్వామి, ప్రధాన కార్యదర్శి మధుకర్, మునేశ్వర్, రావుల గంగన్న, సంజీవ్, జి. సాగర్ రావు, ఎలుగు రాజన్న, ఉత్తం, డి. జగన్మోహన్, అరుణా రాణి, స్వరూప రాణి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీకి హైకోర్టులో ఊరట

- నెల రోజుల జైలు శిక్షపై స్టే



ముషారఫ్ అలీ ఫారూఖీ అప్పటి జిల్లా కలెక్టర్

నిర్మల్, మే 23 (ఆంధ్రజ్యోతి) : హైకోర్టు ఆదేశాల ధిక్కరణకు సంబంధించి నెల రోజుల జైలు శిక్ష అనుభవించాలన్న తీర్పులో నిర్మల్ మాజీ కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీకి ఊరట లభించింది. నిర్మల్ మున్సిపాలిటీలో ఉద్యోగాల నియామకానికి సంబంధించి వేతనాల చెల్లింపు విషయంలో కోర్టు ధిక్కరణపై అప్పటి జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీకి రాష్ట్ర హైకోర్టు నెలరోజుల జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే. తమకు కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ వేతనాలు చెల్లించలేదంటూ మున్సిపాలిటీ ఉద్యోగులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో వేతనాలు చెల్లించాలంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలకు అనుగుణంగా వేతనాలు చెల్లించకపోవడంతో మున్సిపల్ ఉద్యోగులు మరోసారి హైకోర్టు ఎక్కారు. దీంతో హైకోర్టు ముషారఫ్‌కి నెల రోజుల జైలు శిక్ష విధించింది. ఈ తీర్పుపై ఆయన మరోసారి ప్రత్యేక బెంచ్‌ను ఆశ్రయించడంతో జైలు శిక్ష తీర్పుపై కోర్టు స్టే జారీ చేసింది.

బర్కత్‌పురాలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్



నిర్మల్ అర్బన్, మే 23 : కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. జిల్లాకేంద్రంలోని బర్కత్‌పురా కాలనీలో డ్రైనేజీ, రోడ్డు సమస్యల దృష్ట్యా గురువారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పర్యటించారు. కాలనీ అంతటా తిరుగుతూ సమస్యగా ఉన్న డ్రైనేజీ, రోడ్డు వ్యవస్థను పరిశీలించారు. డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తా చెదారం వంటివి తొలగించాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ క్రమంలో మురికినీరు సాఫీగా ప్రవహించేందుకు వీలుంటుందన్నారు. అనంతరం కాలనీ వాసులతో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు ఏర్పడటంతో త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. స్థానిక కౌన్సిలర్ ముజాహిద్ చావుస్, కాలనీ వాసులు ఉన్నారు.

అదుపు తప్పి బస్సు బోల్తా

- మహిళ మృతి.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు



అదుపు తప్పి బోల్తా పడిన ప్రైవేట్ బస్సు

సారంగాపూర్, మే 23 : మండలంలో గల మహబూబ్‌ఘాట్ వద్ద బుధవారం అర్ధరాత్రి నిర్మల్, ఆదిలాబాద్ రహదారిపై ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడి మహిళ మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్ పట్టణానికి బయలుదేరిన ప్రైవేట్ బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో బస్సు బోల్తాపడి ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పరా బేగం అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలైనట్లు పోలీసులు తెలిపారు. తీవ్ర గాయాలైన మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు.

పదే పదే పాడవుతున్న మిషన్ భగీరథ పైప్ లైన్

- ఇంజనీర్ల వైఫల్యమే అంటున్న స్థానికులు, యువకులు



మల్లాపూర్‌లో మిషన్ భగీరథ పైప్ లైన్ పగలడంతో రోడ్డుపై నిలిచిన నీరు

లక్ష్మణచాంద, మే 23 : మండలంలోని మల్లాపూర్ గ్రామంలో గల మిషన్ భగీరథ పైప్ లైన్ పదే పదే పాడువుతోంది. ఇప్పటివరకు నాలుగైదు సార్లు మరమ్మతులు చేపట్టినప్పటికీ పరిస్థితి మొదటికే వస్తోంది. పైప్‌లైన్ పగిలి రోడ్డుపైన నీరు నిల్వ ఉన్న దృశ్యాలను స్థానిక యువకులు ఆంధ్రజ్యోతికి పోస్ట్ చేసి గురువారం తమ గోడును వెల్లబోసుకున్నారు. రోడ్డుపై నీరు నిలవడంతో ఆర్టీసీ బస్సుతో సహా ఇతర ప్రైవేట్ వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవటంతో పాటు తాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదే పదే పైప్ లైన్ పగిలిపోతున్నప్పటికీ సంబంధిత ఇంజనీర్లు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరిస్తున్నారే తప్పా సరైన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇలాంటి పరిస్థితులు ఒక్క మల్లాపూర్ గ్రామంలోనే కాకుండా అన్ని గ్రామాల్లోను పునరావృతమవుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు. సంబంధిత ఇంజనీర్లు సరైన ప్లానింగ్ చేయనందున పదే పదే మరమ్మతులు చేయడం వలన ప్రభుత్వ ధనం కూడా వృధా అవుతున్నట్లు ఆయా గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎన్ని మరమ్మతులు చేసినప్పటికీ మళ్లీ ఎక్కడో ఒకచోట లీకేజీలు ఏర్పడి కలుషిత నీటిని త్రాగవలసిన దుస్థితి దాపురిస్తుందంటున్నారు. దీనికి ప్రధాన కారణం సంబంధిత అధికారుల నిరంతర పర్యవేక్షణ లేకపోవడం, సరైన ప్లానింగ్ లేక పోవడమేనని అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక గ్రామ పంచాయతీలలో మిషన్ భగీరథ పైప్‌లైన్ ఇంట్రా, గ్రిడ్ ప్లానింగ్ నమూనా ప్రతులు లేకపోవడంపై ఆరోపణలకు అద్దం పడుతోంది. ఈ ప్లానింగ్ కాపీలు లేని కారణంగా విద్యుత్ స్తంభాలు వేసినప్పుడు, ఇతర పనులు చేసినప్పుడు పైపులు పగిలి తరచుగా మరమ్మతులకు గురవుతున్నాయి. కాబట్టి సంబంధిత అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాల్సిన అవసరముందని పలువురు కోరుతున్నారు.

ప్రత్యామ్నాయ పైప్‌లైన్ వేస్తాం : కాంట్రాక్టర్ అబ్బిడి రంజిత్‌రెడ్డి

ఈ విషయంలో సంబంధిత కాంట్రాక్టర్ అబ్బిడి రంజిత్ రెడ్డిని వివరణ కోరగా ఆయన స్పందించారు. మల్లాపూర్‌లో తరచుగా మరమ్మతులకు గురవుతున్న విషయం వాస్తవమే. ఇదివరకు నాలుగైదు సార్లు మరమ్మతులు చేశాం. అయినప్పటికీ మళ్లీ పైప్‌లైన్ పగిలింది. దీనికి ప్రధాన కారణం హెవీ వెహికల్స్ పైప్ లైన్ మీద నుండి వెళ్తున్నాయి. ఈసారి ప్రత్యామ్నాయంగా బైపాస్ పైప్ లైన్ (పై భాగం నుండి) వేసి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.

చివరిగింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



పొన్కల్‌లో వరి కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్

మామడ, మే 23 : చివరిగింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ అన్నారు. గురువారం మండలంలోని పొన్కల్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పండని అడిగారు. వర్షాలు పడుతున్నందున తొందరగా కొనుగోలు చేసి లారీలలో రైస్ మిల్లుకు తరలించాలని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలన్నారు. ఎటువంటి కొరతలు లేకుండా చూడాలని కోరారు. వారి వెంట జిల్లా మేనేజర్ శ్రీకళ, ఏపీఎం అరుణ, తదితరులు పాల్గొన్నారు.

గడువు లోపల పనులు పూర్తి చేయాలి

గడువు లోపల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మండలంలోని అనంతపేట్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులన్నీ అత్యంత పారదర్శకంగా చేపట్టాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యమైన వస్తువులను మాత్రమే ఉపయోగించాలన్నారు. పనులు ప్రారంభించడానికి ముందు, పనులు పూర్తయిన తర్వాత ఫోటోలతో కూడిన వివరాలను అందజేయాలని తెలిపారు. మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతులు, విద్యుత్ పనులను, ఫ్లోరింగ్ నిర్మాణం వంటి పనులు పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. జూన్ 5వ తేదీ లోపు అన్ని పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల గురించి వివరాలను గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రామ జనాభా, ఉపాధి హామీ పనులను ఉపయోగించుకుంటున్న కూలీల సంఖ్య, చెల్లిస్తున్న వేతనాలు, కల్పిస్తున్న పనిదినాల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, డీఎం శ్రీకళ, పంచాయతీ రాజ్ ఈఈ శంకరయ్య, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



అనంతపేట్ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, డీఈవో

ప్రైవేట్ ఆసుపత్రుల్లో డీఎం అండ్ హెచ్‌వో ఆకస్మిక తనిఖీ

- నిబంధనలు పాటించని పలు ఆసుపత్రులకు నోటీసులు జారీ

ఖానాపూర్, మే 23 : ఖానాపూర్‌లో పలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ఆసుపత్రులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో అందిస్తున్న సేవా వివరాలు, సర్వీస్ చార్జీలు, పని చేస్తున్న వైద్యుల అర్హతల వివరాలు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ తదితర అంశాలన్నింటినీ ఆసుపత్రి రిసెప్షన్‌లో ప్రదర్శించాలని ఆసుపత్రుల యాజమాన్యాలను ఆదేశించారు. ఆసుపత్రులలో అన్ని ర కాల రిజిస్టర్లను నిర్వహించాలని, రోగులకు అవసరమైన కనీస అవసరాలను ఏర్పాటు చేయా లన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులను నిర్వహించిన వారిపై క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం కఠినచర్యలు తీసుకుంటా మన్నారు. ఖానాపూర్ పట్టణంలో నియమ నిబంధనలు పాటించని సింధూ శ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, ఖాజా హాస్పిటల్‌లకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ రాజేందర్, డిప్యూటీ జిల్లా విస్తరణ మీడియా అధికారి బారే రవీందర్, సీనియర్ అసిస్టెంట్ సంతోష్, తదితరులున్నారు.



ఖానాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎం అండ్ హెచ్‌వో ధనరాజ్

ప్రతీపల్లెలో ఉదయమే పారిశుధ్య పనులు ప్రారంభించాలి

- జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్
- ఖానాపూర్, పెంబి మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష



ఖానాపూర్, మే 23 : ప్రతి పల్లెలో ఉదయం 6 గంటలకే పారిశుధ్య పనులు ప్రారంభమవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. గురువారం ఖానాపూర్‌లోని ఎంపీడీవో సమావేశ మందిరంలో ఖానాపూర్, పెంబి మండలాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పలు అంశాలపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. 2024-25 సంవత్సరానికి గాను ఇంటి పన్ను డిమాండ్‌ను సిద్ధం చేయాలని పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు. ప్రతీగ్రామంలో జరుగుతున్న పారిశుధ్య పనులను మండల పంచాయతీ అధికారులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవో రమేష్, ఎంపీడీవో సునీత, ఖానాపూర్ ఎంపీవో చంద్రశేఖర్, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నిర్మల్ కల్చరల్, మే 23 : నిర్మల్ పట్టణ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ 3వ ఫీడర్ పరిధిలో మరమ్మతు పనుల దృష్ట్యా శుక్రవారం ఉదయం 8 నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో అధికారులు తెలిపారు. ప్రియదర్శిని నగర్, భాగ్యనగర్, ఈద్గామ్, విజయ్ నగర్ కాలనీలో సరఫరా ఉండదని తెలిపారు.

అందుబాటులో జిలుగు విత్తనాలు

కుంటాల, మే, 23 : రైతులకు వర్షాకాలంలో పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడే జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని వ్యవయాధికారి సోమ లింగారెడ్డి తెలిపారు. 30 కేజీల బస్తా రూ. 1,116 ఉంటుందని అవసరమైన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్‌తో తీసుకెళ్లగలరని తెలిపారు.

పది నెలలైనా మరమ్మతులు కరువు

- స్పందించని సంబంధిత శాఖ అధికారులు



కోతకు గురైన కుభీర్ - డోడర్న రహదారి

కుభీర్, మే, 23 : మండల కేంద్రం నుంచి డోడర్న తాండా 1-5 తాండాలతో పాటు పొరుగు మహారాష్ట్ర గ్రామాలకు వెళ్లే ఈ రహదారి గత 10 నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు వద్ద కోతకు గురై ప్రమాదంగా మారింది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని మరికొన్ని రోజుల్లో వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో కోతకు గురైన ఈ రోడ్డు పూర్తిగా కోతకు గురైతే రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సంబంధిత శాఖ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వర్షాకాలానికి ముందు మరమ్మతులు చేపట్టి రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరుతున్నారు.

కల్లూర్‌లో వారసంత ప్రారంభం

కుంటాల, మే, 23: మండలంలోని కల్లూర్ గ్రామంలో గురువారం వారసంత ప్రారంభమైంది. ఇక్కడ సాయిబాబా ఆలయానికి గురువారం లోకేశ్వరం, దిలావర్‌పూర్, భైంసా తదితర మండలాల నుంచి భక్తులు అధికసంఖ్యలో కల్లూరు గ్రామానికి వస్తుంటారని వారి సౌకర్యార్థం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ వారసంతను ప్రారంభించడం జరిగిందని, నేటి నుండి ప్రతి గురువారం ఈ వారసంత కొనసాగుతుందని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. సంతను ప్రారంభించి వ్యాపారస్తులను సన్మానించారు.

